

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 04-04-2025 | సంపుటి - 22 | సంచిక - 340 రూ : 4 | పేజీలు: 8


## ఎవరినీ వదలని ట్రంప్

- పేద నుంచి పెద్ద దేశాలదాకా..
- సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరలేపిన అమెరికా
- భారత్‌పై 26%.. చైనాపై 34%
- మనపై 27 శాతం అదనంగా పడొచ్చని అంచనా
- ఆర్థిక వ్యవస్థకు దెబ్బని ప్రపంచ దేశాల ధ్వజం



2లో



## రుషికొండ ప్యాలెస్‌తో వందల కోట్లు వృథా

- ఆ భవనాలపై వచ్చే నెలలో నిర్ణయం
- పర్యాటకానికి ఇవ్వడానికి అవి పనికిరావు
- మంత్రులు సందర్శించి ఏం చేయాలో చెప్పండి
- పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఒక్కో అంశం బయటకొస్తున్నాయి
- బాబాయ్ గొడ్డలి, కోడికత్తిలాగే ప్రభుత్వంపై నిందలేసేలా వైకాపా కుట్రలు
- పోలవరం-బనకచర్ల అనుకున్న సమయంలో పూర్తి చేద్దాం
- మంత్రులతో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్ఠిలో చర్చ

2లో

## హెచ్‌సీయూ వివాదంపై మంత్రుల కమిటీ

- సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం
- నేటి నుంచే అన్ని వర్గాలతో కమిటీ చర్చలు

2లో





## కంచ గచ్చిబౌలిలో తక్షణం పనులు ఆపండి

- మూడు రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టేయడమేంటి?
- అనుమతులు, పర్యావరణ మదింపు పత్రాలున్నాయా?
- అక్కడ వన్యప్రాణులతో కూడిన అటవీ ప్రాంతం ఉన్నట్లు ఆధారాలున్నాయి
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు.. సుమోటోగా విచారణ
- గంటల వ్యవధిలో హైకోర్టు రిజిస్ట్రార్‌తో క్షేత్ర పరిశీలన..
- అనంతరం స్టే ఉత్తర్వులు

2లో

## 108 గంటల తర్వాత ప్రాణాలతో..

- మయన్మార్‌లో శిథిలాల నుంచి యువకుడిని కాపాడిన సిబ్బంది



బ్యాంకాక్: భూకంపం సృష్టించిన విలయం కారణంగా సర్వత్రా విషాదం అలముకున్న మయన్మార్‌లో అద్భుతం జరిగింది. దాదాపు 108 గంటలకుపైగా శిథిలాల కింద చిక్కుకుపోయిన 26 ఏళ్ల యువకుడిని సహాయక బృందాలు కాపాడాయి. ఈ మేరకు రాజధాని నగరం నేపిడాలో హోటల్‌లో పనిచేసే నెయింగ్ లిన్‌టున్ గత శుక్రవారం భూకంపం అనంతరం భవనం శిథిలాల కింద చిక్కుకుపోయాడు.

తరువాయి 2లో

## అతలాకుతలం

- రాష్ట్రవ్యాప్తంగా దంచికొట్టిన వాన
- వేర్వేరు ఘటనల్లో ఐదుగురి మృతి
- హైదరాబాద్‌లో వాగులుగా మారిన రహదారులు
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: అకాల వర్షం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఈదురుగాలులతో ప్రారంభమై ఉరుములు, మెరుపులు, పిడుగుపాట్లతో వర్షం విరుచుకుపడటంతో జన జీవనం స్తంభించింది. ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో దాదాపు అన్ని డివిజన్లలో కురిసిన భారీ వర్షానికి నగర

తరువాయి 2లో



## అహం వద్దు.. 'సుప్రీం' ఆదేశాలు అమలు చేయండి

- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచన

2లో





## మేం ప్రాజెక్టులు తెస్తుంటే వైకాపాకు కడుపు మంట

- దుష్ప్రచారం చేసేవారిపై రెడ్‌బుక్
- 'మన ఇల్లు- మన లోకేశ్' కార్యక్రమంలో మంత్రి లోకేశ్

2లో

## మేం అధికారంలోకి రాగానే.. 400 ఎకరాల్లో అతిపెద్ద ఎకోపార్క్

- హెచ్‌సీయూ విద్యార్థులకు, హైదరాబాద్ వాసులకు బహుమతిగా ఇస్తాం
- కంచ గచ్చిబౌలి భూములు కొనాలనుకునేవారు ముందే ఆలోచించుకోండి
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్




2లో

# హెచ్‌సీయూ వివాదంపై మంత్రుల కమిటీ

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితో చర్చిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి ప్రకటించారు. కమిటీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా ఉన్నారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించగా.. అక్కడ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే వివరణ ఇచ్చింది. ''1975లో హెచ్‌సీయూకు కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించారు. కానీ భూ యాజమాన్య హక్కులు వర్సిటీకి బదిలీ చేయలేదు. రెవెన్యూ, అటవీ రికార్డుల ప్రకారం.. సర్వే నంబరు 25లోని భూమిని ఏనాడూ అటవీ భూమిగా వర్గీకరించలేదు. ఈ భూమి ఎప్పుడూ హెచ్‌సీయూలో అంతర్భాగం కాదు. గతంలో ఉన్న వివాదంపై హైకోర్టు తీర్పు అనంతరం.. ప్రభుత్వం ఆ భూమిని టీజీఐఐసీ అభ్యర్థన మేరకు ఆ సంస్థకు కేటాయించింది. పూర్తిగా ప్రభుత్వానికి చెందిన ఈ భూమిలో భారీ పెట్టుబడులకు అవకాశం కల్పించడం వల్ల సుమారు 5 లక్షల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా'' అని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై భారాస, భాజపా సహా పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు కూడా చేశాయి. దీంతో కేంద్ర అటవీశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. తాజాగా గురువారం సుప్రీంకోర్టు కూడా ఈ భూముల్లో చెట్ల నరికివేత సహా అన్ని పనులను తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. వివాద పరిష్కార దిశగా దృష్టి సారించి మంత్రుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ శుక్రవారం నుంచే వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చలు జరపనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# రుషికొండ ప్యాలెస్‌తో వందల కోట్లు వృథా

(మొదటి పేజీ తరువాయి)

'వైకాపా హయాంలో రూ.వందల కోట్లు వృథా చేస్తూ రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ఇప్పుడు దేనికీ ఉపయోగపడడం లేదు.. అటు పర్యాటకానికీ అనువుగా లేదు. అలాగని ఖాళీగా వదిలేయలేని పరిస్థితి.. దానినెలా వినియోగంలోకి తేవాలనేది వచ్చే నెలలోపు ఒక నిర్ణయం తీసుకుందాం' అని రాష్ట్ర మంత్రిమండలి భావించింది. గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో అధికారులు వెళ్లిపోయాక.. మంత్రులతో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేద్దామనేదానిపై మంత్రులు పలు ప్రతిపాదనలు చేశారు. 'ఆ భవనాల్లో సుప్రీంకోర్టు బెంచ్ పెట్టాలని కేంద్రాన్ని కోరదాం' అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అనగా.. 'రాష్ట్ర రాజధానిలో అయితే బెంచ్ ఇస్తారేమో కానీ, అక్కడంటే సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించకపోవచ్చు' అని సీఎం అభిప్రాయపడ్డారు. 'డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు ఇవ్వచ్చు' అని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. 'భవనాల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాల్లో మరికొన్ని గదులను నిర్మిస్తే ఇలా డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు ఇవ్వచ్చు' అని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. ఇంకొన్ని ప్రతిపాదనలపై చర్చించాక, మంత్రులు, ఎమ్మెల్యేలు రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించి దానిని ఏం చేయవచ్చో చెబితే బాగుంటుందని మంత్రిమండలి నిర్ణయించింది. ప్రజలను సందర్శనకు అనుమతించడంపై చర్చ జరగ్గా.. అది సాధ్యపడకపోవచ్చనే భావన వ్యక్తమైంది.

*** మనం చేసిన మంచినే చెప్పుకోలేకపోతున్నాం**

'మన రాష్ట్రంలో వివిధ పథకాల కింద భారీ సంఖ్యలో లబ్ధిదారులకు మేలు చేస్తున్నాం. మన వద్ద లబ్ధిదారుల సంఖ్యతో పోలిస్తే ఇతర రాష్ట్రాల్లోని లబ్ధిదారులు 25 శాతం కూడా ఉండరు. అంత పెద్దమొత్తంలో మంచి చేస్తున్నా దాన్ని మనం ప్రజలకు పూర్తిస్థాయిలో చెప్పుకోలేకపోతున్నాం. మరోవైపు ఏ ఘటన జరిగినా ప్రభుత్వంపై నిందలు మోపుతూ సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారంతో వైకాపా కుట్రలు చేస్తోంది. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి విషయంలో ప్రభుత్వం సరిగా స్పందించి, పద్ధతి ప్రకారం విచారణనూ సాగిస్తోంది. కానీ, ఈ విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వైకాపా వ్యవహరిస్తోంది. ప్రవీణ్ మృతికి సంబంధించిన సీసీ కెమెరాల విజువల్స్‌తో ఒక్కో అంశం బయకొస్తోంది. ఆ మరణం మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలు కీలకభూమిక పోషిస్తున్నాయి. మనం అప్రమత్తంగా లేకపోతే బాబాయ్‌గొడ్డలి, కోడి కత్తి, గులకరాయి తరహాలోనే అన్నీ మనపైనే వేస్తారు. సామాజిక మాధ్యమాల్లో వక్రీకరణలు, తప్పుడు పోస్టులు పెట్టేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదు' అని సీఎం స్పష్టం చేశారు. అప్రమత్తంగా ఉంటూ కుట్రలను సమర్థంగా తిప్పికొడదామని ఆయన మంత్రులకు చెప్పారు.

*** పోలవరం-బనకచర్లతో తెలంగాణకూ నీళ్లు**

పోలవరంబనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేయాలనేది తన కల అన్న చంద్రబాబు.. లోక్‌సభ సమావేశాల తర్వాత దిల్లీ వెళ్లి దీనిపై చర్చిస్తామని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం, ప్రైవేటు భాగస్వామ్యంతో దీన్ని అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలని అభిప్రాయపడ్డారు. అవసరమైతే నాగార్జునసాగర్‌లోకి మళ్లించడం ద్వారా తెలంగాణకు కూడా సాగునీరు ఇవ్వొచ్చని సీఎం అన్నారు. దీనిపై చాలాసేపు చర్చ సాగింది.

# కంచ గచ్చిబౌలిలో తక్షణం పనులు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చెట్ల తొలగింపు పనులతో పాటు ఆ భూమిలో చెట్ల సంరక్షణ మినహా అన్నిరకాల కార్యకలాపాలను తక్షణం నిలిపేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మూడు రోజుల్లోనే 100 ఎకరాల్లో చెట్లను కొట్టేయడంపై ఆక్షేపణ వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతకు అనుమతులు, పర్యావరణ మదింపు పత్రాలు ఉన్నాయా అంటూ నిలదీసింది. అటవీ, పర్యావరణ అంశాలకు సంబంధించిన గోదావర్మన్ తిరుమల్‌పాడ్ కేసులో కోర్టు సహాయకుడి (అమికస్‌క్యూరీ)గా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది పరమేశ్వరన్ కంచ గచ్చిబౌలి భూముల్లో జరుగుతున్న చెట్ల నరికివేత పనులపై పత్రికల్లో వచ్చిన కథనాలను గురువారం ఉదయం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. దీంతో న్యాయమూర్తి జస్టిస్ గవాయి స్పందించి.. తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి మధ్యాహ్నం 3.30 గంటలలోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సాయంత్రం కోర్టు పనివేళల ముగింపు సమయంలో హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికను పరిశీలించిన అనంతరం పై విధంగా ఆదేశించారు. ''హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదిక, ఫొటోలు అక్కడున్న ఆందోళనకర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. దాదాపు 100 ఎకరాలను ధ్వంసం చేయడానికి పెద్దసంఖ్యలో భారీ యంత్రాలను మోహరించారు. ఆ ప్రాంతంలో కొన్ని నెమళ్లు, జింకలు, పక్షులు కనిపించినట్లు నివేదికలో ఉంది. అక్కడ వన్యప్రాణులతో కూడిన అటవీప్రాంతం ఉందనడానికి ఇది ప్రాథమిక ఆధారం. దట్టమైన అటవీప్రాంతంలో చెరువు, దాని పక్కన జింకలు ఉన్నాయని నివేదికలో పేర్కొన్నారు. అందుకే మేం ఇది సుమోటోగా స్వీకరించడానికి తగిన కేసు అని భావించి ఇందులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చాం. ఈ కేసులోని అన్ని కోణాలతో రిట్ పిటిషన్ తయారు చేయమని అమికస్‌క్యూరీకి విజ్ఞప్తి చేశాం. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ నెల 16వ తేదీలోపు అఫిడవిట్ దాఖలు చేయాలి'' అని స్టే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రిజిస్ట్రార్ తన నివేదికతోపాటు జతపరిచిన ఫొటోలను చూపుతూ ''ఇది చాలా తీవ్రమైన విషయం. మేం అన్ని కార్యకలాపాలపై స్టే విధిస్తున్నాం. ఆ స్థలంలో తదుపరి చెట్లు కొట్టేయడం కానీ, ఇతరత్రా పనులు కానీ చేపట్టకూడదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదు'' అని జస్టిస్ గవాయి ఆదేశించారు. ఈ ఉత్తర్వులను తూచా తప్పకుండా అమలు చేయకపోతే అందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ బదులిస్తూ.. ''ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం ఈ 400 ఎకరాల భూమిని ఎన్నడూ అటవీప్రాంతంగా ప్రకటించలేదు'' అన్నారు. అందుకు జస్టిస్ గవాయి స్పందిస్తూ.. ''అటవీ ప్రాంతమా? కాదా? అన్నది మరిచిపొండి.. చెట్లు కొట్టడానికి అనుమతులు తీసుకున్నారా?'' అని అడిగారు. అక్కడ చెరువు ఉందంటే అది నీటిప్రవాహ ప్రాంతం అయి ఉండొచ్చని పేర్కొన్నారు. ఎంత పెద్దవారైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేశారు. దీనికి గౌరవ్ అగర్వాల్ బదులిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ కేసుకు సంబంధించిన అన్ని వివరాలనూ సంపూర్ణంగా సమర్పించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. తాము దాఖలు చేసే అఫిడవిట్‌లో అన్ని విషయాలూ వివరిస్తామని పేర్కొన్నారు.

# మేం అధికారంలోకి రాగానే.. 400 ఎకరాల్లో అతిపెద్ద ఎకోపార్క్

హైదరాబాద్: భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో.. తెలంగాణలోనే అతిపెద్ద ఎకోపార్క్‌ను ఏర్పాటుచేస్తామని, ఇది తమ అధినేత కేసీఆర్ నిర్ణయమని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఆ పార్క్‌ను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులకు, గ్రేటర్ హైదరాబాద్‌లో తమను ఏకపక్షంగా గెలిపించిన నగర ప్రజలకు బహుమతిగా అందజేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు విని ఎవరైనా ఆ భూములను కొనుగోలుచేస్తే.. తమ ప్రభుత్వం రాగానే వెంటనే వాటిని వెనక్కి తీసుకుంటుందని, ఇప్పుడు భూములు కొనాలనుకునేవారు ముందే ఆలోచించుకోవాలని.. తర్వాత తమను అనొద్దని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ''రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రియల్‌ఎస్టేట్ విస్తరణ కాంక్షతో పనిచేస్తోంది. మేం మాత్రం భవిష్యత్ తరాల కోసం ఆలోచిస్తున్నాం. దిల్లీలో మాదిరిగా మాస్కులు పెట్టుకోవాల్సిన దుస్థితి హైదరాబాద్‌లో రావద్దనే దూరదృష్టితో ఈ 400 ఎకరాల్లో పచ్చదనాన్ని పరిరక్షించాలనేది మా నిర్ణయం. ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తగ్గకపోతే.. హైదరాబాద్ ప్రజలతోపాటు పెద్దఎత్తున మా పార్టీ కార్యకర్తలం, ప్రజాప్రతినిధులందరం హెచ్‌సీయూకి తరలివెళ్తాం. ఈ పోరాటంలో కలిసివచ్చే పర్యావరణవేత్తలకు అండగా ఉంటాం. పది రోజులుగా విద్యార్థులు పోరాడుతుంటే.. కనీసం వారితో చర్చలు జరపడానికి కూడా ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజాపాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి అణువంతైనా లేదు. ప్రజల సొమ్ముకు ముఖ్యమంత్రి ధర్మకర్త మాత్రమే. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని.. సీఎం మానవతాదృక్పథంతో ఆలోచించాలి. హెచ్‌సీయూలో చదువుకుంటున్న ఇతర రాష్ట్రాల విద్యార్థులకున్నంత ప్రేమలో సీఎం రేవంత్‌రెడ్డికి ఇసుమంతైనా ఉందా? ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికల అమలుకు ఫ్యూచర్‌సిటీలో 14 వేల ఎకరాలు అందుబాటులో ఉండగా.. హెచ్‌సీయూలోని 400 ఎకరాలను ఎందుకు ధ్వంసం చేస్తున్నారు? కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే 270 కోట్ల మొక్కలను నాటి హరితవిప్లవాన్ని సృష్టించాం. పర్యావరణ పరిరక్షణలో, పచ్చదనం పెంపులో దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్‌గా నిలిపాం. ఈ విషయాలపై భారత ప్రభుత్వం ఇచ్చిన నివేదికలను కేంద్ర మంత్రి బండి సంజయ్ చదువుకోవాలి. ఎస్‌ఆర్‌డీపీలో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు కట్టడానికి మా ప్రభుత్వ హయాంలో పిలిచిన టెండర్లను ప్రజల నిరసనలతో రద్దుచేశాం. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామిక లక్షణం'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# అహం వద్దు.. 'సుప్రీం' ఆదేశాలు అమలు చేయండి

దిల్లీ: కంచ గచ్చిబౌలి భూమిలో చేపట్టిన కార్యకలాపాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. ''కంచ గచ్చిబౌలి ప్రాంతంలో అటవీసంపదను నష్టపరిచే ప్రయత్నం జరుగుతోందని సుప్రీంకోర్టు విస్పష్టంగా చెప్పింది. ఒక చెట్టును నరికేందుకే అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితుల్లో ఇంత పెద్దమొత్తంలో చెట్లను తొలగించేందుకు పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? అని ప్రశ్నించింది. జీవవైవిధ్యం కళ్లముందు కనబడుతున్నప్పటికీ చెట్ల నరికివేత కొనసాగించడంపై విస్మయం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు ఈ అటవీసంపద విధ్వంసాన్ని గురువారం ఉదయమే సుమోటోగా తీసుకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని పట్టించుకోకుండా చెట్ల నరికివేతను కొనసాగించడం దురదృష్టకరం. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచనను మార్చుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యక్తిగత అహాన్ని పక్కనపెట్టి సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలి. పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడుకునేందుకు ఆందోళన చేపట్టగా.. అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా



విడుదల చేయాలి'' అని కిషన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

మరోవైపు భాజపా ఎంపీ రఘునందన్‌రావు విలేకర్లతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఇదంతా విద్యార్థులు సాధించిన విజయమేనని పేర్కొన్నారు.

# అతలాకుతలం

హైదరాబాద్: అకాల వర్షం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఈదురుగాలులతో ప్రారంభమై ఉరుములు, మెరుపులు, పిడుగుపాట్లతో వర్షం విరుచుకుపడటంతో జన జీవనం స్తంభించింది. ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో దాదాపు అన్ని డివిజన్లలో కురిసిన భారీ వర్షానికి నగర జీవనం అస్తవ్యస్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాట్లు, గోడకూలిన ఘటనల్లో ఐదుగురు మృతి చెందారు.

**నడి వేసవిలో వణికిన హైదరాబాద్**

భారీ వర్షం హైదరాబాద్‌ను ముంచెత్తింది. ఎల్బీనగర్ నుంచి మొదలు పంజాగుట్ట, అమీర్‌పేట.. ఉప్పల్ నుంచి తార్నాక, సికింద్రాబాద్.. నారాయణగూడ నుంచి రాష్ట్ర సచివాలయం, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వరద నీటితో రహదారులు వాగుల్లా మారాయి. వాహనాల రాకపోకలు గంటలతరబడి నిలిచిపోయాయి. ఖైరతాబాద్, ఆనందనగర్, దిల్‌సుఖ్‌నగర్, రామ్‌నగర్‌లలో పలుచోట్ల చెట్లు కూలాయి. కొన్ని చోట్ల కార్లపై పడగా.. లోపల ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చెట్ల కొమ్మలు విరిగి పడడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయి. మలక్‌పేట్ ఆర్‌యూబీ నడుములోతు నీటితో నిండింది. పలు వాహనాలు వరదలో చిక్కుకున్నాయి. సికింద్రాబాద్ అడ్డగుట్ట బస్తీలో మురుగునీటి కాలువ పొంగిపొర్లడంతో ఇళ్లలోకి నీరు చేరింది. ఖైరతాబాద్ చౌరస్తా వద్ద బుల్కాపూర్ నాలా రహదారిని ముంచెత్తింది. కూడలిలో ఓ చెట్టు నేల కూలింది. ఉప్పల్ చౌరస్తా నుంచి రామంతపూర్ వైపు పలు ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిలిచి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. రెండు గంటల పాటు వర్షం కురవడంతో నగరమంతా ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ద్విచక్ర వాహనదారులు వర్షంలో తడుస్తూ, చలికి వణుకుతూ నరకాన్ని చవిచూశారు.

# ఎవరినీ వదలని ట్రంప్

వాషింగ్టన్: ఆ దేశం.. ఈ దేశం అని లేదు. పేద దేశాలనీ చూడలేదు.. పెద్ద దేశాలనూ వదల్లేదు.. భాగస్వాములనూ బాదేశారు.. తమతో వాణిజ్య లావాదేవీలున్న దేశాలన్నింటిపైనా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ఢంకా మోగించారు. అమెరికాకు దిగుమతయ్యే ప్రతి వస్తువుపైనా కనిష్ఠంగా 10% నుంచి గరిష్ఠంగా 49శాతందాకా సుంకాలను విధించారు. మన దేశంపై 26శాతంతో విరుచుకుపడ్డారు. చైనాపై 34% బాదేశారు. ఐరోపా దేశాలపై 20% విధించారు. ఈ సుంకాల విధింపుపై ప్రపంచ దేశాలన్నీ మండిపడ్డాయి. శ్వేతసౌధంలో బుధవారం సాయంత్రం మీడియా సమావేశంలో ట్రంప్.. సుంకాలను ప్రకటించారు. ఆ వెంటనే కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఆయా దేశాలపై జాలితోనే తమపై విధిస్తున్న వాటిలో సగం సుంకాలనే అమలు చేస్తున్నామన్నారు. వీటిని రాయితీ టారిఫ్‌లుగా పేర్కొన్నారు. దక్షిణాసియా దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలను విధించారు. వీటిలో వియత్నాం, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, కంబోడియా తదితర దేశాలున్నాయి.

**'స్వదేశీ తయారీని ప్రోత్సహించడానికే..'**

అమెరికా మరింత ఎదగడానికి అవకాశం వచ్చింది. సుంకాల ప్రకటనతో స్థానికంగా మళ్లీ పెద్ద ఎత్తున ఉద్యోగాలొస్తాయి. కంపెనీలు తిరిగి వెనక్కి వస్తాయి. విదేశీ మార్కెట్లకు ద్వారాలు తెరుస్తాం. అమెరికాలో పోటీతత్వం పెరిగి సరసమైన ధరల్లో వస్తువులు లభిస్తాయి. దీంతో అమెరికాకు స్వర్ణయుగం వస్తుంది. దశాబ్దాలుగా వాణిజ్య అడ్డంకులను అమెరికా తొలగిస్తూ వచ్చింది. కానీ పలు దేశాలు అమెరికా ఉత్పత్తులపై భారీ సుంకాలను విధిస్తూ వచ్చాయి' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనకు మోదీ గొప్ప స్నేహితుడని ట్రంప్ తెలిపారు. అయితే అమెరికాతో భారత్ సరైన విధంగా వ్యవహరించడం లేదని వ్యాఖ్యానించారు. 52 శాతం సుంకాలను విధిస్తోందని పేర్కొన్నారు. వాణిజ్య విషయానికి వచ్చినప్పుడు కొన్నిసార్లు స్నేహితుడు సైతం శత్రువు కంటే ప్రమాదకరమని ట్రంప్ వ్యాఖ్యానించారు. అంటార్కిటికా దీవులపైనా ట్రంప్ సుంకాలను ప్రకటించారు. జన సంచారం లేని దీవులపైనా ఆయన సుంకాలు విధించడం చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియా నియంత్రణలోని హియర్డ్, మెక్‌డొనాల్డ్ ఐలాండ్‌లపై ట్రంప్ 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ సుంకాల బాదుడుతో ప్రపంచ మార్కెట్లన్నీ పడిపోయాయి.

# మేం ప్రాజెక్టులు తెస్తుంటే వైకాపాకు కడుపు మంట

తాడేపల్లి : చట్టాలు ఉల్లంఘించిన వారితోపాటు ప్రభుత్వ ప్రాజెక్టులపై దుష్ప్రచారం చేసేవారికి రెడ్‌బుక్ వర్తిస్తుందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కనిగిరి నియోజకవర్గం నుంచి 35 వేల మంది ప్రజలు పొట్టచేత పట్టుకుని దేశవ్యాప్తంగా వలస వెళుతున్నారని, పాదయాత్ర సమయంలో ఆ ప్రాంతంలో వలసలు నివారిస్తానని ఇచ్చిన హామీ మేరకు అక్కడ రిలయన్స్ సీబీజీ తొలి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కరవు ప్రాంతంలో యువతకు ఉపాధి కల్పించేందుకు ఇలాంటి ప్రాజెక్టులు తీసుకొస్తుంటే వైకాపా నాయకులకు కడుపుమంట ఎందుకని ప్రశ్నించారు. ఈ దుష్ప్రచారానికి ముగింపు పలికేందుకు అటువంటి వారిని రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తానని సభలో చెప్పానన్నారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో 'మన ఇల్లు మన లోకేశ్.. పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో గురువారం లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రెడ్‌బుక్ పేరు చెప్పగానే వైకాపా నాయకులు బెంబేలెత్తిపోతున్నారన్నారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు, మరొకరు స్నానాల గదిలో పడి చేయి విరిగిందన్నారు.

**ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే..**

విజనరీ చంద్రబాబుకు, ప్రిజనరీ జగన్‌కు ఎంతో తేడా ఉందని లోకేశ్ వ్యాఖ్యానించారు. 'తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనివారు కూడా మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పు చేశారు కాబట్టే ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవర్నీ కలవని ఆయనకు.. ప్రతిపక్షంలోకి వెళ్లాక కనీసం వాళ్ల పార్టీ కార్యకర్తలను కలిసేందుకూ సమయం లేదు' అని జగన్‌ను ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమంలో తమతో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని.. పాస్టర్ ప్రవీణ్ మరణంపై జరుగుతున్న దుష్ప్రచారమే ఇందుకు ఉదాహరణ అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోందని, తప్పు చేసిన వారిని ఎవర్నీ వదిలేది లేదని స్పష్టం చేశారు.

# 108 గంటల తర్వాత ప్రాణాలతో..

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం సహాయక బృందాలు ఎండోస్కోపీకి ఉపయోగించే కెమెరాను శిథిలాల్లోకి పంపి చూడగా.. ఓ వ్యక్తి కదులుతున్నట్లు కనిపించింది. వెంటనే వారు కూలిన భవనం స్లాబ్‌కు పెద్ద రంధ్రం చేసి.. నెయింగ్‌ను కాపాడారు. మరోవైపు, మయన్మార్‌లో భూకంప మృతుల సంఖ్య 3,085కు

# ఈ నెల 27న జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలి

*** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : ఈ నెల 27వ తేదీన జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. హెచ్సీయులో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని ..నాడు కెసిఆర్ ప్రకృతిని కాపాడుతూ హరిత హారం పేరుతో చెట్లు నాటి జీవరాశులకు ,భవిష్యత్ తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా.. చెరువులు, కుంటలు ప్రాజెక్టులతో జలకళతో తెలంగాణ రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదని.. కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ఎక్కడ చూసినా ఎండిన చెరువులు ..కుంటలు, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇవన్నీ కూడా ప్రజలకు తెలియ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని, ప్రతీ కార్యకర్తను కూడా పార్టీ గుర్తుపెట్టుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ .. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, భద్రయ్య, గిరిబాబు, సంతోష్, గోపరాజు, శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, మేడిప్లస్ శ్రీనివాస్, సయ్యద్ ముజీద్, .మారబోయిన రవి యాదవ్, శ్రీకాంత్ , సాయి మిద్దెల మల్లారెడ్డి, ఆర్.కె.గౌడ్, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్ , సలీం పాషా, బాబు మియా, ఎడివి శ్రీకాంత్, పండరి శ్రీకాంత్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సప్పిడోళ్ళగూడెం, తూర్పుగూడెం గ్రామాలలో బిజెపి సమావేశాలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం మందోళ్ళ గూడెం గ్రామపంచాయతీ పరిధి సప్పిడోళ్ళగూడెం, తూర్పుగూడెం గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని ప్రజలతో గురువారం సమావేశం నిర్వహించారు. సప్పిడోళ్ళగూడెం, తూర్పు గూడెం గ్రామాలు 10, 11బూత్ ల అధ్యక్షులు నెట్టు అంజయ్య, సప్పిడి ప్రశాంత్ రెడ్డిలు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. చేయూత పథకం లబ్ధిదారులకు రూ.4వేలు, మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు రూ.2,500లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోయ ఇందిర సంజీవ, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్, బిజేవైఎం నాయకులు దిండు భాస్కర్, కాయితి ముత్యాలు, కొండూరు వికాస్, కిసాన్ మోర్చా నాయకులు మునగాల వెంకట రెడ్డి, సుర్కంటి మోహన్ రెడ్డి, యాట సత్తయ్య, పగిళ్ల అంజిరెడ్డి, కాటం లింగస్వామి, పగిళ్ల వెంకటరెడ్డి, పగిళ్ల అనిల్ రెడ్డి గారు, యాట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : సన్న బియ్యం పంపిణీ చారిత్రక నిర్ణయమని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగానూ చరిత్రలో నిలిచిపోయే విధంగా పథకం ఉందని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మలోతు చౌహన్ నాయక్ లు అన్నారు. గురువారం పుట్టగూడెం తండాలో రేషన్ షాప్ లో ఉచిత సన్న బియ్యం షాప్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారు హర్షించదగ్గ విషయమని ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. రాష్ట్రంలో బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఇలా తొండి వైఖరి చేసి ప్రజలను అయోమయం చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీ కి దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేసేలా కోరాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విటల్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్యా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, చందు నాయక్, సీతారాం నాయక్, భంగి నాయక్,జిలేందర్ నాయక్, హరి నాయక్,నాగేష్, వెంకటి సంతోష్,తిత్రి,హట్టి, డీలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'ఆ భూములను హెచ్‌సీయూకు రిజిస్ట్రేషన్ చేయాలి'

బషీర్‌బాగ్: హెచ్‌సీయూ భూములను రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీకి అప్పగించి రిజిస్ట్రేషన్ చేయాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. వర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ నవీన్ ఎర్రం, పోస్ట్ డాక్టోరల్ బి.రోహిత్, ఇతర విద్యార్థులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, విద్యార్థులపై లాఠీఛార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరింది. బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు తదితరులు మాట్లాడారు. విద్యార్థుల నిరసన కార్యక్రమాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చేస్తున్న వ్యాఖ్యలు కుట్రపూరితమని విమర్శించారు. ప్రశ్నించిన విద్యార్థులపై పోలీసులు విచక్షణరహితంగా లాఠీఛార్జీకి పాల్పడ్డారని.. అక్రమ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేశారని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతులు బహిష్కరించి నిరసనలు కొనసాగిస్తున్నప్పటికీ పాలకమండలి చోద్యం చూస్తోందని దుయ్యబట్టారు.

### ఉచిత సన్న బియ్యం

## పంపిణీని ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే



యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : పోచంపల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ ఒకటో తారీఖున హుజూర్నగర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలోనే సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇది చారిత్రాత్మక నిర్ణయమని, నేడు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సన్న బియ్యం పంపిణి చేయడం ఆనందంగా ఉందని, పోచంపల్లి మున్సిపల్ పరిధిలో మొత్తం 13 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్తుంది అని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యమని తెలిపారు. మహిళల కోసం ఫ్రీ బస్సు,ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మొదలైన పథకాలన్నీ మహిళల కోసమే ఈ ప్రభుత్వం చేపట్టిందని కొనియాడారు. ఈ నెలలో రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం,తదితర పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని, మన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న గాని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తు ప్రజలందరికీ ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ.. తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**: చిన్నం బాలరాజు కురుమ**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ సాయుధ పోరాటానికి ఎదురొడ్డి.. ప్రాణాలర్పించి పోరాటానికి స్ఫూర్తి నింపిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కురుమ సంఘం జిల్లా కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ కొనియాడారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నం బాలరాజు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహిళలపై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరశాలి దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఆనాడు ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య ముందుండి పోరాడి నిజాం సైనిక రజాకార్ల తుపాకుల గుండ్లకు బలై సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. నేటి యువత దొడ్డి కొమలయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు నర్సింహ్మా కురుమ, ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కంకల కృష్ణ కురుమ, మండల అధ్యక్షుడు కొండే శ్రీశైలం కురుమ, నాయకులు కడగంచి చలమందరాజు కురుమ, వల్లూరు భోగయ్య కురుమ, బచ్చ మల్లేశం కురుమ, నారి బాలరాజు, అచ్చని కృష్ణ కురుమ, కంకల శేఖర్ కురుమ, కొండే నరసింహ కురుమ, బాలం బాలకృష్ణ కురుమ, డోకె వెంకటేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ సీతారామచంద్ర స్వామి..

## దేవాలయంలో తలంబ్రాల ప్రక్రియ ప్రారంభం

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్నకొండూరు రోడ్డులోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా దేవాలయంలో మహిళా భక్తులచే తలంబ్రాలు వడ్లు వలిచే కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు చౌటుప్పల్ రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు వలిచే కార్యక్రమంలో పాల్గొని తలంబ్రాలు తయారు చేయడం తమకు సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. సీతారాముల ఆశీస్సులు చౌటుప్పల్ పట్టణంలోని ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వెన్ రెడ్డి సంధ్య, కడారి కల్పన, డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, వర్కాల వెన్నెల రవి గౌడ్ కామిశెట్టి శ్రీదేవి, గుర్రం విమలమ్మ, చింతల విజయలక్ష్మి, వర్కాల మంజుల, బొడ్డు నిర్మల, వీసం నిర్మల, గర్దాసు లక్ష్మి, సింగిరెడ్డి రజిత, డాక్టర్ మంచి కంటి రాజేశ్వరి, దాచేపల్లి లక్ష్మి ముటుకులోజు శమంత, ముటుకుల్లోజు నీరజ, సురోజు రాణి, సువర్ణ లక్ష్మి, అనూష, రమాదేవి, బొబ్బిళ్ళ జ్యోతి, బొబ్బిళ్ళ అనూష, కామిశెట్టి కావ్య, మామిడి వెంకటమ్మ, జోర్రీగల లక్ష్మి, చింతల రాణి, వైశ్యరాజు భవాని, ఉల్లగంటి లక్ష్మి, జొన్నదల రమాదేవి, సొల్లేటి పద్మ, శాలిని, అశ్విని, వనం అర్చన, గడ్డిపాటి విజయలక్ష్మి, జూకంటి రేవతి, దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్, వర్కాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11న మార్కెట్లోకి 7300 ఎంఏహెచ్ బ్యాటరీతో ఐక్యూ జెడ్10




హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి: హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ జెడ్10 సిరీస్ ను 2025 ఏప్రిల్ 11న భారత్ లో లాంచ్ చేయనుందనీ ప్రకటించింది.ప్రధానంగా కళాశాల విద్యార్థులు, యువ నిపుణులను లక్ష్యంగా చేసుకున్న ఐక్యూ జెడ్10 భారతదేశపు మొట్టమొదటి అతిపెద్ద 7300 ఎమ్ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్ ఎవర్ 1 ఇది భారీ వాడకంతో కూడా రెండు రోజులకు పైగా సులభంగా ఉంటుందనీ తెలిపింది.ఇది 0.789 సెంటీమీటర్ల మందంతో భారతదేశపు స్లిమ్ 7300 ఎమ్ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్ 2, ఇది విద్య, సామాజిక జీవితం పాఠ్యేతర కార్యకలాపాలను నిరంతరం సమతుల్యం చేసే యువ మెగా టాస్కర్లకు సరైన ఎంపిక అని ప్రకటించింది.స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 ప్రాసెసర్ పై పనిచేసే ఐక్యూ జెడ్10 8.2ఎల్ ప్లస్ కంటే ఎక్కువ ఆకట్టుకునే ఎంటియు బెంచ్ మార్క్ స్కోర్ తో నిలుస్తుందనీ సెగ్మెంట్ 3 లో 5000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్ నెస్ తో ప్రకాశవంతమైన క్వాడ్ కర్వ్డ్ అమోఎల్ఈడీ డిస్ ప్లేను కలిగి ఉందనీ వెల్లడించింది. ఐక్యూ జెడ్ 10 లో 90 వాట్ల ఫ్లాష్ ఛార్జ్ కూడా ఉందనీ, ఇది ఎల్లప్పుడూ ప్రయాణంలో ఉండే యువతకు అనువైనదని, ఐక్యూ జెడ్10 ప్రీమియం సౌందర్య డిజైన్ ను కలిగి ఉందనీ, స్టైలిష్ ఫ్రేమ్, విజువల్ గా సిమెట్రిక్ ఫ్రంట్ , బ్యాక్ డ్యూయల్ కర్వ్ లను కలిగి ఉందనీ తెలిపింది. విలాసవంతమైన స్టెల్లార్ బ్లాక్ అత్యాధునిక గ్లేసియర్ సిల్వర్ అనే రెండు ఆకర్షణీయమైన కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉండనుందని ప్రకటించింది.

## వైభవంగా శ్రీ వెంకట శివ రామాలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ కౌసల్య కాలనీలో గల శ్రీ వెంకట శివ రామాలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ అంగరంగ వైభవంగా గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త, 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గణపతి పూజలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం మంగళ వాయిద్యము, స్వస్తి వచనము, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, నాంది, మాతృక పూజ, పంచగవ్య ప్రాశనము, ఆచార్యాది ఋత్విక్ వర్ణనము, యజ్ఞశాల ప్రవేశము, నవగ్రహ ఆరాధన, యజ్ఞ కుండ సంస్కారము, ప్రధాన దేవత హవనములు, హారతి, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం మాతృ యోగిని, వాస్తు క్షేత్ర, పాలక బ్రహ్మాది మండల దేవతా స్థానములు, స్థాపిత దేవతా మంత్ర, వాహనములు, హారతీ, మంత్ర పుష్పము, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 3వ తేది నుంచి 5వ తేది వరకు ఆలయంలో పూజలు , 6వ తేదిన శ్రీ రామ నవమి వేడుకలు జరపబడునని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రలు కావాలన్నారు.

# అభియాన్ పాదయాత్ర విజయవంతం చేయాలి

*** భువనగిరి ఆలేరు అసెంబ్లీ రాష్ట్ర కోఆర్డినేటర్ సంధ్యా రెడ్డి**

యాదాద్రి భువనగిరి ,ప్రజాస్ఫూర్తి : అభియాన్ పాదయాత్ర విజయవంతం చేయాలని భువనగిరి ఆలేరు అసెంబ్లీ రాష్ట్ర కోఆర్డినేటర్ సంధ్యా రెడ్డి అన్నారు. గురువారం మండల కోఆర్డినేటర్, టౌన్ కోఆర్డినేటర్స్ ని నియమించారు. డిసిసి అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి. మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు సమావేశం డిసిసి అధ్యక్షులు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో రహదారి బంగ్లాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డి , భువనగిరి అసెంబ్లీ ఆలేర అసెంబ్లీ కోఆర్డినేటర్ సంధ్య రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మండల టౌన్ ప్రెసిడెంట్లు కోఆర్డినేటర్స్ నాయకులు తో మీటింగ్ ఏర్పాటు చేయనైనది తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియమించిన భువనగిరి అసెంబ్లీ ఆలేరు అసెంబ్లీరాష్ట్ర కోఆర్డినేటర్ సంధ్యా రెడ్డి మాట్లాడుతూ మండల కోఆర్డినేటర్స్ టౌన్ కోఆర్డినేటర్ మండల అధ్యక్షులు అభియాన్ పాదయాత్ర విజయవంతం చేయాలి ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్పు బీర్లా ఐలయ్య కుంభం అనిల్



కుమార్ రెడ్డి సహకారంతో పాదయాత్ర విజయవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మండలాల్లోప్రతి మండలం టౌన్ వార్డులు గ్రామ పట్టణాలలో జై బాపూ జై భీమ్ ఈ సంవిధాన నినాదాలతో జిల్లావ్యాప్తంగా సంవత్సరం పాటు ప్రతి గ్రామంలో మండలంలో జై భీమ్ నినాదంతో ప్రజలు మమేకంతో ముందుకెళ్తాం కాంగ్రెస్ పార్టీ చరిత్రతో ప్రతిష్టపరుస్తాంరోజుకు రెండు గ్రామాలుగానే వార్డులు గాని పాదయాత్ర జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో ప్రజలతో కార్యకర్తలతో మమేకమై సమస్యలు తెలుసుకొని మన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లి అలాగే బీసీ రిజర్వేషన్ 42% అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా ఎస్సీ వర్గీకరణ చేసిన సందర్భంగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పోతనక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో విపత్కర పరిస్థితిలో ఎదుర్కొంటుంది గత పది సంవత్సరాలు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. ఇటీవల పరిణామాల రాజ్యాంగ స్ఫూర్తి నీ దెబ్బతీస్తున్న ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతి నెలకొల్పుతున్నాయి విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విదేశీయులను రెచ్చగొడుతున్నాయి. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ డిసిసి అధ్యక్షులు ఆడం సంజీవరెడ్డికి సన్మానం అలాగే రాష్ట్ర పిసిసి కోఆర్డినేటర్ సంధ్య రెడ్డికి స్వాగతం పలికినం ఈ కార్యక్రమ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బోనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్,పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జాంగిర్, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మండల అధ్యక్షులు కావున అధ్యక్షులు డిసిసి అధ్యక్షులు మండల టౌన్ కోఆర్డినేటర్స్ గా నియమించారు. భువనగిరి పట్టణ కోఆర్డినేటర్ గా కవిత గౌడ్, ఆలేర్ పట్టణ కోఆర్డినేటర్ గా పిట్టల బాలరాజు, మండల కోఆర్డినేటర్ బోనగిరి భరత్ గౌడ్, బొమ్మలరామారం కోఆర్డినేటర్ గా వెంకట్ నాయక్ ,యాదగిరిగుట్ట టౌన్ కోఆర్డినేటర్ గా బి శ్రీనివాస్ మండల్, యాదగిరిగుట్ట చిక్క స్వామి, ఆలేరు మండల్ జక్కజంగారెడ్డి, రాజపేట్ వి వెంకటేష్, ఆత్మకూర్ గూడూరు నిఖిల్, గుండాల తోట శ్రీనివాస్, తుర్కపల్లి కె సాయి , బీబీనగర్ మండల్ సాగర్ రెడ్డి ,వలిగొండ మండలం పి నారాయణ, పోచంపల్లి కే శ్రీనివాస్, వారందరికీ కోఆర్డినేటర్ బాధ్యతలు ఇచ్చిరూ ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల మనోజ్ గౌడ్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి , ప్రజా స్ఫూర్తి : యాదగిరిగుట్టలో కాంగ్రెస్ నాయకుడు పచ్చిమట్ల మనోజ్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్, కౌకుంట్ల బాల్రెడ్డి, కూరగాయల కృష్ణ, పసుల శీను, సైదాపురం పాండు,గుండు నరసింహ, గుండు జ్యోతి, గంధ మల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోజ్ ను పూలమాలలు శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. కేక్ కట్ చేసిన మనోజ్ మిఠాయి పంపిణీ చేశారు

## తాత నగర్ లొ సన్న బియ్యాం కార్యక్రమం ప్రారంభం



యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేద ప్రజలకు సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా 12, 13, 29 వార్డులో రేషన్ షాప్ నెంబర్ 7 బోనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ ,తంగడిపల్లి రవికుమార్, బర్రె జాంగిర్, పోట్నాక్ ప్రమోద్ కుమార్ ,గుర్రాల శ్రీనివాస్, హెరికర్ రమేష్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తాత నగర్ లొ సన్న బియ్యాం కార్యక్రమం ప్రారంభం



యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేద ప్రజలకు సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా 12, 13, 29 వార్డులో రేషన్ షాప్ నెంబర్ 7 బోనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ ,తంగడిపల్లి రవికుమార్, బర్రె జాంగిర్, పోట్నాక్ ప్రమోద్ కుమార్ ,గుర్రాల శ్రీనివాస్, హెరికర్ రమేష్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులపై కేసులు బనాయించడం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం

*** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సింధం శ్రీకాంత్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : యూనివర్సిటీ భూముల విక్రయాన్ని అడ్డుకోవడానికి నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అమానుషంగా లాటి చార్జీలు చేసి కేసులు బనాయించడం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సింధం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నీ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం అవుతుంటే స్థానిక ఎమ్మెల్యే అరకిపూడి గాంధీ మౌనం ఎందుకు వహిస్తున్నారన్నారు. అచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి, ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. సంపద సృష్టించడం చాతకాక ఇప్పుడు విలువైన సెంట్రల్ యూనివర్సిటీ భూముల మీద కన్నేసి, విలువైన భూములను అమ్మాలని చూడడం సిగ్గుచేటన్నారు. గతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ అంటూ ఉదరగొట్టే ఉపన్యాసాలు ఇచ్చినటు వంటి సీఎం రేవంత్ రెడ్డి గారికి ఇప్పుడు పర్యావరణ సంరక్షణ , వన్యప్రాణి పరిరక్షణ అనే విషయాలు గుర్తుకు లేవా అని ఆయన ప్రశ్నించారు, కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం చేతకాక ,సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి సొమ్ము చేసుకోవాలని చూస్తుందన్నారు. ఇదే పరిస్థితులు కొనసాగితే పర్యావరణ దెబ్బతిని రాబోయే రోజుల్లో ఢిల్లీ తరహా కాలుష్యం పెరిగి హైదరాబాద్ నగరంలో కూడా పిలవడానికి స్వచ్ఛమైన గాలి కూడా కరువై ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ రకమైనటువంటి దుర్మార్గమైన చర్యలను మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఇంత దుర్మార్గం తన నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు, ఒకవైపు టిఆర్ఎస్ పార్టీ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ ఉంటే మరొకవైపు బి ఆర్ఎస్ ఎమ్మెల్యేని అని చెప్పుకునే అరికెపూడి గాంధీ ఎందుకు మాట్లాడలేదు, నిజంగా ఆయన బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే ఇకనైనా మనం వీడి ఎమ్మెల్యే గాంధీ టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజల పక్షాన నిలబడాలని ఆయన డిమాండ్ చేశారు.

## సరైన పత్రాలు చూపించి యజమానులు తమ వాహనాలను తిరిగి పొందవచ్చు



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులతో సంభంధం ఉన్న 116 ద్విచక్ర వాహనాలు , 10 ఇతర వాహనాలు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురం నందు ఉంచడం జరిగిందని జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి ఓ.సుధాకరరావు తెలిపారు.ఇట్టి వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను ఈ రోజు నుండి 6 నెలల లోపు పొందవచ్చునని గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పోంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల ప్రకారం ఈ Unclaimed వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచడమైనదని తెలిపారు.కావున ఇట్టి వాహనాల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మోటార్ వాహనాల అధికారి కోరారు.

## శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ వారి మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం అన్నారు. సనాతన ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5న ఉప్పల్ భాగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సోదరీసోదరమణులందరు పెద్ద ఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారల కన్వీనర్ ఆర్ సి మూర్తి, సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, సీ తెలంగాణ అధ్యక్షులు సాయి ప్రసాద్, సమన్వయకర్త శరన్ కండల, జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, రాజ్య లక్ష్మి యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, శశి హరి, పవన్, లక్ష్మి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

*** మున్సిపల్ కమిషనరును ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మిషనరును ఆదేశించారు. కొత్త గూడెం మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్, పాల్వంచ కమిషనరైన సుజాతకు మంగళవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా వేలాది మంది భక్తులు భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చిపోతుంటారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర గ్రామాల నుంచి వివిధ పనులపై కొత్తగూడెం జిల్లా కేంద్రానికి, పాల్వంచ పట్టణానికి వచ్చే ప్రజలు తాగునీరు కోసం ఇబ్బందిపడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సూచించారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు

*** ఎస్పీ రోహిత్ రాజు**

శ్రీరామనవమి మరియు పట్టాభిషేక మహోత్సవము - భద్రాచలం
పూర్తి సమాచారం కొరకు ఈ క్రింది QR CODE ను స్కాన్ చేయగలరు
SCAN THIS QR CODE
https://bhadrachalam.netlify.app

ప్రజా స్ఫూర్తి ,భద్రాద్రి కొత్తగూడెం: ఈ నెల 6 , 7 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి , పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం,సెక్టార్లు , లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక క్యూఆర్ కోడ్ ను ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. https://bhadrachalam.netlify.app ఆన్లైన్ లింకు ద్వారా నవమి , పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చునని తెలిపారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు. రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ , పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కలెక్టరేట్కు బాంబు బెదిరింపు

*** పరిశీలించిన బాంబు స్క్వాడ్ పోలీస్ బృందాలు**



మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్కు మెయిల్ లో బాంబు బెదిరింపు మెసేజ్ రావడంతో జిల్లా కలెక్టర్ గౌతం అప్రమత్తమయ్యారు. వెంటనే పోలీస్ శాఖ కు సమాచారం అందించడంతో గురువారం బాంబు స్క్వాడ్ పోలీస్ బృందాలు కలెక్టరేట్ ను క్షుణ్ణంగా పరిశీలించి బాంబు బెదిరింపు తప్పుడు సమాచారం అని జిల్లా కలెక్టర్ గౌతమ్ కు తెలిపారు. బాంబు బెదిరింపు పై తదుపరి విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ పోలీసులను ఆదేశించారు

# వ్యవసాయ భూమి లో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది

* **సంపదను పెంచే పరిశ్రమలను స్థాపించాలి..**
* **ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు త్వరితగతిన చేపట్టాలి..**
* **అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: వ్యవసాయ భూములలో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధి హామీ పనులు, జల్ సంచెయ్ జెన్ భాగీదారి, నర్సరీలలో మొక్కల పెంపకం, త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, అంగన్వాడీలలో విద్యుదీకరణ తదితర అంశాలపై గురువారం ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ లక్ష్యాలను సాధించినందుకు అధికారులను అభినందించారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఉపాధి హామీ పథకం లక్ష్యాలను త్వరితగతిన పూర్తయ్యాలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో అన్ని వ్యవసాయ భూముల్లో ఫాం పాండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50 వేల ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. బోర్ ఉన్న ప్రతి వ్యవసాయ భూమిలో కచ్చితంగా ఫాం పౌండ్ ఉండాలన్నారు. ఫాం పాండు నిర్మాణం ద్వారా చేపల పెంపకం, అజోల్ల పెంపకం వంటి వాటిని సాగు చేయడం ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. మన జిల్లాలో చేపడుతున్న ఫాం పౌండ్ త్రవ్వకాలు, మునగ సాగు వంటి వాటిని ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం కూలీల అందరికీ జీవనజ్యోతి , జీవన సురక్ష పథకం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరికి ఆ పథకాల యొక్క ప్రయోజనాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందువలన ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు వద్ద త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు.. ఇంకుడు గుంతలు నిర్మాణాల్లో జిల్లాలోని యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడతారు వారిని ఆగస్టు 15 న 5 గురికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుంది అని తెలిపారు.. జిల్లాలోని అన్ని నర్సరీలో ఖాళీగా ఉన్న బ్యాగులలో మందారం, మునగ మొక్కలను పెంపకం చేపట్టాలన్నారు. మునగ సాగులో మన జిల్లా తమిళనాడును మించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పైప్ లైన్ల మరమ్మత్తుల వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని, పనులు పూర్తి చేయడంలో నాణ్యత పాటించాలని, ఇంకా ఎక్కడైనా త్రాగునీటికి అవసరమైన పైప్ లైన్ ల వివరాలను అందించాలన్నారు. సోమవారంలోగా అందించాలన్నారు. ఏప్రిల్ నెల ఆఖరి లోపు అన్ని పనులను పూర్తి చేయాలని, మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14 వరకు గడువు ఉందని కలెక్టర్ తెలిపారు.. సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో భాగంగా ప్రతి మండలంలో ఒకచోట స్థానిక శాసనసభ్యులచే సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్ ,ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం.. సద్వినియోగం చేసుకోవాలి

**- తాడూరి వెంకట్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలం తుఫ్రాన్ పేట గ్రామం కమిటీ హాల్ వద్ద ఉచిత సన్న బియ్యం పథకాన్ని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దొడ్డు బియ్యం తింటున్న నిరుపేదలు ఉచితంగా సన్న బియ్యం పంపిణీతో సంతోషంగా ఉన్నారన్నారు. డీలర్లు సక్రమంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, చెంచల పెద్ద యాదయ్య, వర్కురి యాదయ్య, చీమ్మల వెంకట్ రెడ్డి, గంధం ఆంజనేయులు, పరిధం శేఖర్, మంటిపల్లి రాజు, పరిధం సురేష్, చెంచల మల్లేష్, చెంచల నాగేశ్వరావు, ముదంగుల యాదయ్య, బాతరాజు నర్సింహా, గంధం శంకర్, చెంచల జంగయ్య, కంకణాల సాయి, రేషన్ డీలర్ చెంచల చంద్రకళ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం ద్వారా ప్రతి వ్యాధికీ సమర్థమైన చికిత్స అందించవచ్చు

*** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఆయుర్వేదం ద్వారా ప్రతి వ్యాధికీ సమర్థమైన చికిత్స అందించవచ్చని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బాలాజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐజాక్స్ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనదన్నారు. ప్రస్తుతం అది కొంత వెనకబడినట్లు కనిపిస్తోందని తెలిపారు. ఆస్పత్రిలో పంచకర్మ ట్రీట్మెంట్, గ్యాస్ట్రైటిస్, సోరియాసిస్ వంటి సమస్యల కోసం ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉంచామని చెప్పారు. గత 15 ఏళ్లుగా ఆయుర్వేద రంగంలో అనుభవాన్ని సంపాదించామని, ఇప్పుడు అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు..

## లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు**





మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణి పథకాన్ని లబ్ధిదారులందరు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు. గురువారం శామీర్‌పేట మండల పరిధిలో గల రేషన్ దుకాణం (షాప్ నెంబర్ 3312025)లో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియను ఇంచార్జీ సివిల్ సప్లయ్ అధికారి సుగుణబాయ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. శామీర్‌పేట రేషన్ షాప్ పరిధిలో ఎంత మంది లబ్దిదారులు వున్నారు. రేషన్ సరుకులు సరఫరా ఎంత అవుతున్నాయి, క్రమం తప్పకుండా నెలవారిగా ఎంత మంది లబ్దిదారులు రేషన్ సరుకులు తీసుకుంటున్నారు, సరుకుల వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం పంపిణీ నిర్వహిస్తున్న ఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, స్కానర్ రశీదులను , తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి రేషన్ కార్డుదారు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోని లబ్ధిపొందాలని సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా కార్డుదారులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి తీసువెళ్లాలన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సన్నబియ్యం పంపిణీలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని డీలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూడి తహాశీల్దార్లు సంయుక్త, స్మృతి, సంబంధిత అధికారులు, డీలర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి దొడ్డి కొమరయ్య త్యాగం వెలకట్టలేనిది

*** బీసీ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్**




రాజపేట, ప్రజా స్ఫూర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం రాజపేట మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు. పీడిత వర్గాల విముక్తి కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాన్ని వెలకట్టలేమన్నారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘ అధ్యక్షుడు వస్పరి సుధాకర్, మండల కురుమ సంఘం నేతలు రేగు సిద్దులు, గవ్వల సిద్ధేశ్వర్, ఎమ్మ శ్రీను, రేగు శ్రీశైలం, కాకల్ల ఉపేందర్, కాకల్ల నవీన్, కోరే వెంకటేష్, వస్పరి సిద్ధులు, సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేష్, సిపిఐ మండల నాయకులు చిగుళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను కలిసిన ఆలేరు ఎమ్మెల్యే





యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : ఢిల్లీలో పార్లమెంట్ లో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ని , లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, బిసి మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు

## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పరిష్కరిస్తా

*** ఆల్వీన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పరిష్కరిస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో డ్రైనేజ్ , రోడ్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ వెంకటపాపయ్య నగర్లో ఎ.ఇ శ్రావణి , కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెంకటపాపయ్య నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ లైన్ , డ్రైనేజీ లైన్ పూర్తయిన సీసీ రోడ్లకు ప్యాచ్ వర్క్ పనులు పూర్తిచేయాలని , సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తి చేస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, జూపల్లి జనార్ధన్ రావు, దేవేందర్ రావు, నరసింహులు, జీవన్ రెడ్డి, విక్కీ, ఎల్లయ్య, వెంకటస్వామి గౌడ్, అశోక్, వెంకట్ రెడ్డి, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ వద్ద కొనసాగిన ఆందోళనలు



హైదరాబాద్ గచ్చిబౌలి: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను టీజీఐఐసీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థి సంఘాలు, ఏబీవీపీ ప్రతినిధులు గురువారం నిరసనలు, ఆందోళనలు కొనసాగించారు. ఉదయం 11 గంటలకు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు ఆధ్వర్యంలో నగరానికి చెందిన పలువురు విద్యార్థులు క్యాంపస్ వద్దకు చేరుకున్నారు. వర్సిటీ చిన్న గేట్ ఎక్కి లోపలికి వెళ్లేందుకు కొందరు ప్రయత్నించగా.. మరికొందరు వర్సిటీ గోడ దూకి లోపలికి పరుగుతీశారు. అప్రమత్తమైన పోలీసులు వారందరినీ అడ్డుకుని వాహనాల్లో ఠాణాకు తరలించారు. మధ్యాహ్నం మరికొంతమంది ఏబీవీపీ విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రెండోగేటు వద్దకు రావడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆనాడు ఇందిరాగాంధీ వర్సిటీకి భూములు కేటాయిస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ వాటిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని రాంబాబు అన్నారు. జీవ వైవిధ్యాన్ని దెబ్బతీసే విధంగా 400 ఎకరాల్లో చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

### రెండు ప్రవేశ ద్వారాల వద్ద బైఠాయింపు..

వర్సిటీ ప్రాంగణం నుంచి పోలీసులను, జేసీబీలను వెనక్కి పంపించాలంటూ హెచ్‌సీయూ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు రెండు ప్రవేశ ద్వారాల వద్ద బైఠాయించి నిరసన కొనసాగించారు. 400 ఎకరాల్లో ఎటువంటి పనులు చేయొద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసినా.. లెక్క చేయడంలేదని ఆరోపించారు. హెచ్‌సీయూ వద్ద విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో గురువారం పోలీసులు భారీగా మోహరించారు. ఈ భూములపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా.. వామపక్ష విద్యార్థి సంఘాలైన పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ధర్నా చేపట్టేందుకు విద్యార్థులు ప్రయత్నించగా.. పోలీసులు అరెస్ట్ చేసి వేర్వేరు ఠాణాలకు తరలించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కంచ గచ్చిబౌలి భూములను హైకోర్టు రిజిస్ట్రార్ పరిశీలించి వెళ్లారు. సుప్రీం ఆదేశాలు తమకు అనుకూలంగా

పిల్లలకు వేసే ఊలు చలికోట్లు, బూటీస్, టోపీ వంటివన్నీ ముద్దుగా ఉంటాయి కదా. క్రమేణా ఆ ఊలు ఇంటీరియర్‌లోనూ భాగమైంది. రకరకాల కళాకృతుల్లో 'వాల్ డెకార్'గా అందరి మనసులూ దోచేస్తోంది. గోడకు ఏ ఫొటోనో, మరేవో అలంకరణ వస్తువులు ఉంచడం ఒకప్పటి పద్ధతి. కానీ ఇప్పుడు ఈ అందమైన 'క్రోషే డెకార్లు'... పక్షులుగా, ప్లాంట్ హోల్డర్లుగా, ఫొటో ఫ్రేములు, గోడ గడియారాలుగా... ఇలా భిన్న రూపాల్లోనూ చక్కగా ఒదిగిపోతున్నాయి. ముచ్చటైన రంగుల్లో ఉన్న ఇవి మనసుని ఆహ్లాదంగా మార్చేస్తాయి. సుతిమెత్తని, రంగురంగుల ఈ వాల్ హ్యాంగింగ్లను పిల్లల రూములు, పడక గదులు, హాల్... ఇలా ఎక్కడైనా తగిలించేయొచ్చు. కంటికి నిండుగా, ఇంటికి అందంగా, సృజనాత్మకత మెండుగా ఉన్న వీటిని చూసిన వారెవరైనా మెచ్చుకోక మానరు కదా!

# ఊహకందునా 'ఊలు' అందం!





















# ట్రంప్ ప్రతీకార సుంకాలు..

## నష్టాల్లో మొదలైన స్టాక్ మార్కెట్లు..



**ముంబై:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై ప్రతీకార సుంకాలను ప్రకటించారు. భారత్‌పై 26శాతం ప్రతికార సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ సుకాల ప్రభావం గురువారం భారత స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడింది. దాంతో మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ప్రారంభంలోనే మార్కెట్లు నష్టాలతో మొదలయ్యాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనమయ్యాయి. ప్రస్తుతం సెన్సెక్స్ 343.75 పాయింట్లు పతనమై.. 76,273.69 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. నిఫ్టీ 88.15 పాయింట్లు తగ్గి.. 23,244.20 వద్ద కొనసాగుతున్నది. ట్రేడింగ్‌లో దాదాపు 106 షేర్లు లాభపడగా.. 234 షేర్లు పతనమయ్యాయి. సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ లాభాల్లో కొనసాగుతున్నాయి. ఇక బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఓఎన్‌జీసీ, విప్రో, టాటా మోటార్స్ నష్టాల్లో కొనసాగుతున్నాయి.

ఇప్పటికే వరుస నష్టాలతో లక్షల కోట్ల సంపద ఆవిరి కాగా.. గురువారం సైతం భారీగా నష్టాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే, అంతర్జాతీయ మార్కెట్లు సైతం నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. సుమారు నాలుగు శాతం నాస్డాక్ ఫ్యూచర్స్ డౌన్ అయ్యాయి. స్ట్రెయిట్ టైమ్స్, హంగ్‌సెంగ్, నిక్కీ225 నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికాకు ముఖ్యమైన భాగస్వామి అయినప్పటికీ.. ట్రంప్ రెండో 'టారిఫ్ కింగ్' భారత్‌ను అభివర్ణించారు. ట్రంప్ నిర్ణయం 50శాతం బేసిస్ పాయింట్లకుపైగా ప్రభావితం చేయగలదని అంతర్జాతీయ బ్రోకింగ్ సంస్థ మాక్వేరీ పేర్కొంది. 26 శాతం సుంకం భారతదేశ జీడీపీపై 30 బిలియన్ల మేర ప్రభావం చూడపే అవకాశం ఉందని పేర్కొంది. 2025 క్యాలెండర్ ఇయర్ చివరి నాటికి భారత్ కలిగి ఉండే 4.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీలో దాదాపు 0.7శాతం ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంది.

# దేశంలోనే తొలి పాడ్ హెూటల్..



**న్యూఢిల్లీ:** దేశంలోనే తొలి పాడ్ హెూటల్ ఢిల్లీలో ప్రారంభమైంది. గంటల తరబడి ప్రయాణం రైలులో మాత్రమే చేయవచ్చు. కానీ చాలాసార్లు రైలు ఆలస్యం కావడం వల్ల, రైల్వే స్టేషన్‌లో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్‌కు వచ్చే ప్రయాణీకులకు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ నుండి ఇది ఒక ప్రత్యేక బహుమతి.

ఇప్పుడు అలాంటి వ్యక్తులు విశ్రాంతి కోసం పాడ్ స్టేషన్‌కు వచ్చి కొన్ని గంటలు లేదా కొన్ని రోజులు కూడా విశ్రాంతి తీసుకోవచ్చు. దీని కోసం వారు చాలా తక్కువ ధర చెల్లించాల్సి ఉంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు వచ్చి 4-6 గంటలు విశ్రాంతి తీసుకోవాల్సిన, రైలు కోసం వేచి ఉండాల్సిన లేదంటే రాత్రి సమయం గడపాల్సిన వారికి, ఇది అత్యంత చౌకైన, ఉత్తమమైన వసతి సౌకర్యం.

### పాడ్ హెూటల్ అంటే ఏమిటి?

ఇది ఒక రకమైన హెూటల్. ఇందులో చిన్న గదులు ఉంటాయి. సాధారణంగా ఒక వ్యక్తి బస చేయడానికి రూపొందించారు. ఈ గదులను పరిమిత స్థలంలో నిర్మించారు. ఇవి నిద్రించడానికి, విశ్రాంతి తీసుకోవడానికి మాత్రమే తయారు చేశారు. ఒక మంచం, చిన్న వార్డ్‌రోబ్ వంటి వస్తువులు అందుబాటులో ఉన్నాయి. తక్కువ బడ్జెట్‌తో ప్రయాణించే వారికి, ఒక రోజు, కొంత సమయం విశ్రాంతి తీసుకోవడానికి ఒక స్థలం అవసరమయ్యే వారికి ఇది సరైనది.

### దేశంలోనే తొలి పాడ్ హెూటల్

దేశంలోని ఏ మెట్రో స్టేషన్‌లోనైనా ఇలాంటి సౌకర్యం ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. న్యూఢిల్లీ రైల్వే మెట్రో స్టేషన్ పైన ఉన్న మొదటి అంతస్తులో నిర్మించారు. ఈ పాడ్ హెూటల్ చాలా విలాసవంతమైన రీతిలో నిర్మించడం జరిగింది. ఒక గదిలో 6 నుండి 12 డార్మిటరీ పడకలు ఉంటాయి. వాటిపై సౌకర్యవంతమైన మందపాటి పరుపులు ఉంటాయి. ఇది కాకుండా, క్లీన్ షీట్లు, దుప్పట్లు, దిండ్లు అందిస్తారు. దీనితో పాటు, గోప్యతను కాపాడుకోవడానికి అన్ని పడకల వెలుపల అందమైన కర్టెన్లు కూడా ఏర్పాటు చేశారు. గదిలో లైట్, ఫ్యాన్‌తో పాటు ఏసీ సౌకర్యం కల్పించారు. ఇంటర్నెట్ కోసం వైఫై సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు.

### అత్యాధునిక సదుపాయాలు

పురుషులు, మహిళలకు వేర్వేరు వసతి గృహాలు నిర్మించారు. అంతేకాకుండా, శుభ్రమైన మరుగుదొడ్ల కోసం ఏర్పాట్లు కూడా జరిగాయి. ఇక్కడ బస చేసిన తర్వాత ప్రయాణీకులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. వినోదం కోసం వివిధ ఆటలు ఆడటానికి ఏర్పాట్లు చేశారు. క్రికెట్ మ్యాచ్‌లు లేదా సినిమాలు చూడటానికి ప్రొజెక్టర్ కూడా అందించారు. ప్రజలు లాంజ్ ప్రాంతంలో మినీ థియేటర్, పూల్ టేబుల్, ఫుట్‌బాల్ టేబుల్, వివిధ బోర్డ్ గేమ్‌ల సౌకర్యాన్ని కూడా పొందుతారు.

### ఛార్జీలు ఎలాగంటే..?

ఇక్కడి ఛార్జీల విషయానికి వస్తే, ప్రయాణీకులు రూ.400 చెల్లిస్తే ఆరు గంటలు, రూ.600కి రోజంతా పాడ్ హెూటల్‌లో బస చేయవచ్చు. ఈ సౌకర్యం దేశవ్యాప్తంగా ఢిల్లీకి వచ్చే ప్రజలకు, ముఖ్యంగా కొంత పని కోసం ఇక్కడికి వచ్చి కొంతకాలం తర్వాత తిరిగి వెళ్లాల్సిన వారికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. కొంతకాలం ఇక్కడే ఉండగలరు. ఇక్కడ ఆగి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం వేచి ఉండవచ్చు. విమానాశ్రయానికి వెళ్లాల్సి వస్తే, న్యూఢిల్లీ మెట్రో స్టేషన్ నుండి విమానాశ్రయ లైన్‌ను తీసుకోవచ్చు.

# ట్రాయ్ దెబ్బకు దిగొచ్చిన జియో..

## రెండు నయా రీచార్జ్ ప్లాన్స్ లాంచ్..!




**న్యూఢిల్లీ:** ఇటీవల టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా అన్ని టెలికం కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. టెలికం కంపెనీలు కాలింగ్, ఎస్ఎంఎస్‌లతో మాత్రమే చౌక రీఛార్జ్ ప్లాన్‌లను అందించాలని ఆదేశించింది. ట్రాయ్ విధించిన నిబంధనల మేరకు ప్రముఖ టెలికం కంపెనీ జియో కాలింగ్, ఎస్ఎంఎస్‌లతో మాత్రమే రెండు చౌక రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఇటీవల జియో తన వెబ్‌సైట్‌లో రెండు కొత్త వాయిస్ ఓన్లీ ప్లాన్‌లను జాబితా చేసింది. వినియోగదారులు 365 రోజుల వరకు వ్యాలిడిటీను అందించేలా రూ.1958 ప్లాన్, అలాగే 84 రోజుల వ్యాలిడిటీలతో రూ.458 ప్లాన్‌ను లాంచ్ చేసింది. జియో లాంచ్ చేసిన ఈ ప్లాన్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

రూ.458 ప్లాన్: జియో కొత్త రూ.458 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో యూజర్లకు అపరిమిత కాలింగ్‌తో పాటు 1000 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. దీంతో పాటు జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు కూడా ఉచిత యాక్సెస్ లభిస్తుంది. ఈ ప్లాన్ ప్రత్యేకంగా కాలింగ్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉపయోగించే వినియోగదారుల కోసం తీసుకువచ్చారు. ఈ ప్లాన్ ద్వారా భారతదేశం అంతటా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత కాల్స్, ఉచిత జాతీయ రోమింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

# మళ్లీ అదే కథ..

## తీరు మార్చుకోని సన్‌రైజర్స్, ఓటముల హ్యాట్రిక్

**కోల్‌కతా:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఓడిపోయింది. టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటిగా బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ.. అంచనాలను అందుకోలేకపోతోంది. సమష్టిగా విఫలమై ఓటముల హ్యాట్రిక్ నమోదు చేసింది. గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. 80 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. దీంతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి చేరుకుంది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. హెూమ్ టీమ్‌కు బ్యాటింగ్ అప్పగించాడు. దీంతో ఫస్టు బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 200/6 పరుగులు చేసింది. ఆ జట్టు బ్యాటర్లలో వెంకటేశ్ అయ్యర్.. 29 బంతుల్లో 60 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ అజింక్య రహానే (27 బంతుల్లో 38 రన్స్), రఘువంశీ (32 బంతుల్లో 50 రన్స్), రింకూ సింగ్ (17 బంతుల్లో 32 రన్స్) కూడా రాణించారు. సన్‌రైజర్స్ బౌలర్లలో మహమ్మద్ షమీ, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీ, హర్షల్ పటేల్, కామిందు మెండిస్ ఒక్కో వికెట్ చొప్పున తీశారు.







అయితే సన్‌రైజర్స్‌లో ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ లాంటి విధ్వంసకర వీరులు ఉండటంతో విజయంపై ఫ్యాన్స్ ఆశలు కోల్పోలేదు. కానీ ఛేజింగ్ ప్రారంభమైన కాసేపటికే ఆశలు అడియాశలు అయ్యాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న టాప్ ఆర్డర్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. ట్రావిస్ హెడ్ (4), అభిషేక్ శర్మ (2), ఇషాన్ కిషన్ (2) జట్టు స్కోరు పది రన్స్ కూడా కాకముందే పెవిలియన్ చేరారు.

ఆ తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి (19), కామిందు మెండిస్ (27), హెన్రిచ్ క్లాసెన్ (33) కాసేపు నిలబడ్డా.. ఓటమి అంతరాన్ని తగ్గించారే తప్ప గెలిపించలేకపోయారు. చివరకు సన్ రైజర్స్.. 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌట్ అయింది. 80 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి ముడేసి వికెట్లు తీశారు. ఆండ్రీ రసెల్ 2, హర్షిత్ రాణా 1, సునీల్ నరైన్ 1 వికెట్ పడగొట్టారు.

# అయోధ్య రాముడి సన్నిధిలో ముంబై క్రికెటర్లు



**ముంబై:** ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ సొంత మైదానంలో బోణీ కొట్టి పాయింట్ల ఖాతా తెరిచింది. తదుపరి మ్యాచ్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌తో తలపడనుంది ముంబై. ఈ మ్యాచ్ కోసం ఉత్తరప్రదేశ్ చేరుకున్నారు ఇరుజట్ల ఆటగాళ్లు. కీలకమైన ఈ మ్యాచ్‌కు ముందు ముంబై స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ అయోధ్య రాముడిని దర్శించుకున్నాడు. భార్య దేవిశ యాదవ్‌తో కలిసి బాల రాముడికి పూజలు చేసి.. ఆశీర్వాదం తీసుకున్నాడు సూర్య. అతడితో పాటు ముంబై ఆటగాళ్లు తిలక్ వర్మ, పేసర్ దీపక్ చాహర్, కరణ్ శర్మ అయోధ్య మందిరాన్ని సందర్శించారు. గత 13 సీజన్లుగా తొలి మ్యాచ్‌లో ఓడిపోతూ వస్తున్న ముంబై ఇండియన్స్ సొంత మైదానంలో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన సూర్యకుమార్ యాదవ్ తమ జట్టు బోణీ కొట్టడంలో కీలక పాత్ర పోషించాడు. కోల్‌కతాను 116 పరుగులకే కట్టడి చేసిన ముంబై.. స్వల్ప లక్ష్యాన్ని 16.2 ఓవర్లలోనే ఊదేసింది. ఓపెనర్ రియాన్ రికెల్టన్ అర్ధ శతకంతో చెలరేగగా.. సూర్య తనదైన షాట్లతో విరుచుకుపడ్డాడు. ఆండ్రూ రస్సెల్ బౌలింగ్‌లో అతడు ఫైన్‌లెగ్ దిశగా కొట్టిన సిక్సర్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది. ఇప్పటివరకూ ఆడిన మూడు మ్యాచుల్లో ఒక విజయంతో.. హార్దిక్ పాండ్యా సేన పాయింట్ల పట్టికలో 5వ స్థానంలో ఉంది. శుక్రవారం . లక్నోను ఓడించి మరో మరో రెండు పాయింట్లు ఖాతాలో వేసుకోవాలనే కసితో ఉంది మాజీ ఛాంపియన్.

# అతనే నా భర్త.. నా జీవితం అతని చుట్టూ తిరుగుతూ ఉంటుంది

## మహ్‌వశ్ ఆసక్తికర పోస్ట్



**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ జంట తమ వివాహ బంధానికి స్వస్తి పలికిన విషయం తెలిసిందే. గత నెల వీరికి ముంబై ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. కోర్టు తీర్పుతో ప్రస్తుతం ఎవరి జీవితాల్లో వాళ్లు ముందుకు వెళ్తున్నారు. అయితే, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్‌తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మహ్‌వశ్ తాజాగా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఇన్‌స్టాగ్రామ్‌లో 'హస్బెండ్' వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోకి చాహల్ లైక్ చేయడం ఆసక్తికరంగా మారింది.

ఆ వీడియోలో మహ్‌వశ్ హిందీలో మాట్లాడుతూ.. 'నా జీవితంలోకి ఏ అబ్బాయి వస్తాడో.. అతనే నా జీవితంలో ఏకైక వ్యక్తి అవుతాడు. అతనే నాకు స్నేహితుడు. అతనే నా ప్రియుడు. అతనే నా భర్త. నా జీవితం అతని చుట్టూ తిరుగుతూ ఉంటుంది. నాకు అవసరం లేని వ్యక్తులు వద్దు. ఆ సమయంలో నేను ఇతర అబ్బాయిలతో కూడా మాట్లాడలేను' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ ఆకర్షిస్తోంది. మహ్‌వశ్ షేర్ చేసిన ఈ రీల్ వీడియోని చాహల్ లైక్ చేశాడు. దీంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

ధనశ్రీ వర్మతో విడాకుల అనంతరం చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్జే మహ్‌వశ్ తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్‌గా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ వార్తలకు బలం చేకురింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచే కాకుండా పలు ఈవెంట్స్‌లో కూడా ఇద్దరూ జంటగానే మెరిశారు. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తోంది.

# ఘనంగా గ్రాండ్‌మాస్టర్ పెళ్లి

## సంగీత్‌లో చిందేసిన చెస్ దిగ్గజం

**న్యూఢిల్లీ:** భారత యువ గ్రాండ్‌మాస్టర్ విదిత్ గుజరాతీ వివాహ బంధంలో అడుగుపెట్టాడు. వ్యూహాత్మక ఆటతీరుతో ప్రత్యర్థులను చిత్తు చేసే అతడు ఏప్రిల్ 2వ తేదీన మనువాడాడు. బుధవారం హెూమియోపతి వైద్యురాలైన నిధి కటారియాను విదిత్ వివాహం చేసుకున్నాడు.

మహారాష్ట్ర సంప్రదాయం ప్రకారం కుటుంబసభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో కన్నులపండువగా వీళ్ల కల్యాణం జరిగింది. నా జీవితంలో అత్యుత్తమైన రోజు అనే క్యాప్షన్‌తో ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నాడు విదిత్. కొత్త జంటకు అభినందనలు చెబుతున్నారు పలువురు చెస్ క్రీడాకారులు.

విదిత్ సంగీత్ వేడుకలో చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, ప్రపంచ ఛాంపియన్ డి.గుకేశ్‌లు చిందేశారు. విదిత్‌తో కలిసి బాలీవుడ్ పాటలకు ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. నెదర్లాండ్స్ చెస్ ఆటగాడు అనిశ్ గిరీ సతీసమేతంగా హాజరయ్యాడు. కొత్త పెళ్లి కొడుకు విదిత్.. ఏప్రిల్ 7వ తేదీ నుంచి మళ్లీ చదరంగం





పోటీల్లో పాల్గొననున్నాడు. ప్యారిస్ వేదికగా జరగనున్న ఫ్రీ స్టయిల్ చెస్ గ్రాండ్‌స్లామ్‌లో బరిలోకి దిగనున్నాడు ఈ గ్రాండ్‌మాస్టర్. ఫిడే ర్యాంకింగ్స్‌లో 25వ ర్యాంక్ సాధించిన విదిత్ ప్యారిస్ గడ్డపై సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు.







టాకీస్: రిద్ధి కుమార్ ప్రధానంగా తెలుగు చిత్రాలలో పనిచేసే భారతీయ నటి. ఆమె 2018లో తెలుగు సినిమా లవర్ తో తొలిసారిగా నటించింది. కుమార్ క్యాండీ తో వెబ్‌లోకి ప్రవేశించింది. 2022లో హ్యూమన్ ఆమె ఓ సిరీస్‌లో కూడా కనిపించింది. ఈ ముద్దుగుమ్మ, ఎప్పుడు సోషల్ మీడియా యాక్టీవ్ గా ఉంటూ తన మూవీ విషయాలు, ఫోటోషూట్స్ ఆడమానులతో పంచుకుంటూ ఫిదా చేస్తుంది. అలాగే తాజాగా ఈ వయ్యారి భామా షేర్ చేసిన ఫోటోలను సోషల్ మీడియా తెగ వైరల్ చేస్తున్న కుర్రాళ్లు. రిద్ధి కుమార్.. లవర్ సినిమాతో చలన చిత్ర అరంగేట్రం చేసింది. రాజ్ తరుణ్ సరసన కథానాయకిగా ఈ మూవీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన

## సొగసులో రంభకి.. అందంలో ఉర్వశికి పోటీ ఈ సొగసరి..

రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తలుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇందులో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఇక ఇప్పటివరకు మరో తెలుగు సినిమా చేయలేదు. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు. అలాగే అటు మలయాళం లోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటెస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుంది. దీంతో ఇప్పుడు నెట్టింట ఓ రేంజ్ లో అలరిస్తుంది. వరుస ఫోటోషూట్స్ చేస్తూ గ్లామర్ ట్రీట్ ఇస్తుంది. కుర్రకారు మతులు పోగొడుతుంది ఈ బాలీవుడ్ బ్యూటీ. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తున్న రాజా సాబ్ సినిమాలో ఓ ముఖ్య పాత్రలో నటిస్తుంది ఈ వయ్యారి భామ. ఎప్పుడు సోషల్ మీడియా యాక్టీవ్ గా ఉంటూ తన మూవీ విషయాలు, ఫోటోషూట్స్ ఆడమానులతో పంచుకుంటూ ఫిదా చేస్తుంది. అలాగే తాజాగా ఈ వయ్యారి భామా షేర్ చేసిన ఫోటోలను సోషల్ మీడియా తెగ వైరల్ చేస్తున్న కుర్రాళ్లు.

## శ్రీలీల కెరీర్ ట్రాక్ తప్పడానికి కారణం అదేనా..?

టాకీస్: శ్రీలీల కెరీర్‌కి సరైన గైడెన్స్ లేదా..? వరసగా సినిమాలు చేస్తే చాలు అనుకుంటున్నారా..? కథ విషయంలో అస్సలు పట్టించుకోవట్లేదా..? కాంబినేషన్ బాగుండి.. రెమ్యునరేషన్ ఇస్తే చాలా..? ఈ మధ్య కాలంలో శ్రీలీల ఓకే చేసిన సినిమాలు చూస్తే ఈ డౌట్స్ ఎవరికైనా వస్తాయి. అసలు ఎందుకు కథల విషయంలో శ్రీలీల అస్సలు కేర్ తీసుకోవట్లేదు..?

నిజంగానే ఈ పాట శ్రీలీల కెరీర్‌కు బాగా సూట్ అవుతుందిప్పుడు. ఆమె సినిమాలను చూసాక ఫ్యాన్స్ కూడా ఇదే అడుగుతున్నారు.. మీ కెరీర్‌కు వాట్స్ హ్యాపెనింగ్ అని..! అదేదో రెమ్యునరేషన్ కోసమే సినిమాలు చేస్తున్నారేమో అనిపిస్తుంది ఈ మధ్య శ్రీలీల కెరీర్ చూస్తుంటే..! భగవంత్ కేసరి మినహాయిస్తే.. ఒక్కటంటే ఒక్క సినిమాలోనూ ఇంపార్టెన్స్ ఉన్న పాత్ర చేయలేదు ఈ బ్యూటీ.

శ్రీలీల సినిమాలో ఉన్నారంటే.. మూడు పాటలు.. అందులో డాన్స్ అన్నట్లు మారిపోయింది పరిస్థితి. కేవలం డాన్స్ కోసమే ఆమెను తీసుకుంటున్నారేమో అనిపిస్తుంది. స్కంద, ఆదికేశవ, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్.. తాజాగా రాబిన్ హుడ్.. వీటిలో ఏ సినిమా కూడా శ్రీలీల కెరీర్‌కు ఉపయోగపడలేదు. పైగా ఎందుకిలాంటి రోల్స్ అనే క్వశ్చన్ కూడా వస్తుంది. చేసిన 8 సినిమాల్లో.. పెళ్లి సందడి, ధమాకా, భగవంత్ కేసరి మాత్రమే హిట్టు.. గుంటూరు కారం పర్లేదనిపించింది. మిగిలినవన్నీ ఫ్లాపే.

గ్యాప్ తీసుకున్నా పర్లేదు గానీ మంచి సినిమాలు చేయమంటున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం తెలుగులో ఉస్తాద్, మాస్ జాతర, అఖిల్ 6 సినిమాలతో బిజీగా ఉన్నారు శ్రీలీల. శివకార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న పరాశక్తి.

సినిమాతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు శ్రీలీల. ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. అలాగే హిందీలో కార్తిక్ ఆర్యన్ సినిమాలో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాలు హిట్టైతే.. శ్రీలీల పక్క ఇండస్ట్రీల్లోనూ పాగా వేయడం ఖాయం. కానీ ఇప్పటికైనా కథల విషయంలో కేర్ తీసుకుంటేనే.. కెరీర్ గాడిన పడుతుంది.

## హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్

**టాకీస్:** అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించ బోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండ గా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి



వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 -ట్రైలర్ విశేషంగా ఆకట్టు-కుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా వచ్చిన హిట్ 3 -ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరించింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్‌గా మారాడనే కామెంట్స్ వినిపించాయి.




## తమన్నాకు బాలీవుడ్ మరో బంపర్ ఆఫర్..

టాకీస్: స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోతున్నారు తమన్నా. ఓవైపు హీరోయిన్‌గా వరస సినిమాలు చేస్తూనే.. మరోవైపు స్పెషల్ సాంగ్స్ కూడా చేస్తూనే ఉన్నారు. పైగా తమన్నా అప్పియరెన్స్ ఈ సినిమాలకు కలిసొస్తుంది కూడా. స్త్రీ 2 కోసం బాలీవుడ్‌లో ఫస్ట్ టైమ్ స్పెషల్ సాంగ్ చేసారు తమన్నా.. అది ఇండస్ట్రీ హిట్ కావడంతో ఈమెకు ఆఫర్స్ క్యూ కడుతున్నాయిప్పుడు. స్త్రీ 2 తర్వాత తమన్నా బాలీవుడ్ కెరీర్‌కు రెక్కలొచ్చాయి. సినిమాల కంటే ఎక్కువగా మా సినిమాలో ఒక్క పాట చేయండి ప్లీజ్ అనే ఆఫర్స్ ఎక్కువైపోయాయి ఈమెకు. తాజాగా రైడ్ 2లోనూ అదిరిపోయే స్పెషల్ సాంగ్‌కు సిద్ధం అవుతున్నారు తమన్నా. అజయ్ దేవ్‌గన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో రితేష్ దేశ్‌ముఖ్ విలన్‌గా నటిస్తున్నారు. రవికుమార్ గుప్తా తెరకెక్కిస్తున్న రైడ్ 2 మే 1న విడుదల కానుంది. కంటెంట్ ఓరియెంటెడ్‌గా సాగే ఈ సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేయబోతున్నారు.. ఆమెతో పాటు హనీసింగ్ కూడా కనిపించబోతున్నారని తెలుస్తుంది. ఇక తెలుగు విషయానికి వస్తే సంపత్ నంది కథ, స్క్రీన్ ప్లే అందిస్తున్న ఓదెల 2 సినిమాతో బిజీగా ఉన్నారు తమన్నా. ఏప్రిల్ 17న విడుదల కానుంది ఈ చిత్రం.

## రాహుకేతు పూజలో పాల్గొన్న పూజాహెగ్డె

టాకీస్: శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం.



అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది. తాజాగా ఇవాళ పూజా హెగ్డే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్ని స్వామి, అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు శేష వస్త్రం తో సత్కరించి, వేద ఆశీర్వచనాలు... తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.